ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 22 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 4



## నయనానందకరంగా రామయ్యకు పవళింపు సేవ



**భద్రాచలం, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:** భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న వసంత పక్ష ప్రయుక్త శ్రీరామ నవమి తిరు కల్యాణ నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ప్రాకార మండపంలో ఉత్సవ పెరుమాళ్లకు అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం యాగశాలలో ఆస్థాన స్థానాచార్యులు కేఈ స్థల శాయి నేతృత్వంలో ఆచార్య, బ్రహ్మ ఋత్వికులు చతుః స్థానార్చాన జరిపారు. సాయంత్రం 6 గంటలకు బేడా మండపంలో బంగారపు ఊయలలో స్వామిని ఉంచి విశ్వక్సేన ఆరాధన, కర్మణః పుణ్యావాహన జరిపి, ఊయలను శేష పాన్పుగా భావించి ఆదిశేషున్ని, అష్టదిక్పాలకులను ఆవాహన చేశారు. అనంతరం ఊయల చుట్టూ చక్ర పొంగలిని బలిహరణంగా సమర్పించారు.


- బిల్లులు, కాటా స్లిప్పులు, లోడింగ్ పేపర్స్ లేకుండా మొక్కజొన్న రవాణా
- రైతు పేరిట మోసం...!
- లారీలలో ఓవర్ లోడింగ్ తో రాష్ట్రం దాటుతున్న మొక్కజొన్న
- అసలు చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది ఎక్కడా..!
- చెక్ పోస్టుల వద్ద సిబ్బందికి రూ. వేలల్లో జీతాలు
- పట్టించుకోని వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ అధికారులు
- అధికారుల మౌనం వెనుక ఆంతర్యమేమిటో..!
- జిల్లా అధికారులు జర దృష్టి సారించారూ..






# వ్యవసాయ మార్కెటింగ్ శాఖా..
# మజాకా..!

2 లో



క్రింది స్థాయి కాంట్రాక్టు కార్మికుల నుండి అధికారుల నిర్లక్ష్య వైఖరికి మండలంలోని బొమ్మనపల్లిలో గల ఇల్లందు వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ ను చూస్తే నిజం అనేది కళ్లకు కనిపిస్తుంది. సంబంధిత శాఖ అధికారులు, సిబ్బందే మాకెందుకులే అనుకుంటున్నారేమో వారికి తగ్గట్టుగా కాంట్రాక్ట్ కార్మికులు తయారయ్యారనేది వాస్తవం. మండలంలోని పలు ప్రాంతాల నుంచి మొక్కజొన్న రవాణా చేస్తున్న లారీలకు సంబంధించిన లోడింగ్ బిల్లులు ఉండవు. వాటిని పరిశీలించాల్సిన అధికారులు, సిబ్బందికి పట్టింపే ఉండదు. ఆ శాఖనే తమకు అనుకూలంగా ఉంటుందని సంబంధిత ట్రేడర్స్, గుత్తేదారులు లోడ్ అయిన లారీలను ఇష్టారాజ్యంగా రాష్ట్రం దాటిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సంబంధిత వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ లలో ఈ లారీలను తనిఖీ చేయకపోవడమా లేదా లారీలను చెక్ పోస్ట్ ను దాటించడానికి వారితో ఏమైనా రూపాయి కారు ఒప్పందం చేసుకున్నారా అనే విమర్శలు లేకపోలేదు. అంతేకాకుండా సదరు వ్యాపారికి సంబంధించిన సరుకుకు జీఎస్టీ బిల్లు, ఆన్‌లైన్ బిల్లులు ఉండవనేది పక్కా సమాచారం.

■ టేకులపల్లి, ప్రజాజ్యోతి

## మానవత్వం చాటుకున్న హిజ్రాలు

### తీసుకోవడమే కాదు ఇవ్వడమూ తెలుసు



2లో

## అకాల వర్షంతో..
# అతలాకుతలం

### నేలకొరిగిన చెట్లు, నీట మునిగిన పంటలు

**పినపాక/కరకగూడెం, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:** అకాల వర్షంతో రైతులు ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గాలి దుమారం రావడంతో అనేక చెట్లు నేలకొరిగాయి. వచ్చిన వర్షం రైతుల ఆశలపై నీళ్లు జల్లుతూ చేతికి వచ్చిన పంటను నోటిదాకా రాకుండా చేసింది. ఆరుగాలం శ్రమించి పండించిన

మిగతా 2 లో..



# వ్యవసాయ మార్కెటింగ్ శాఖా.. మజాకా..!

**టేకులపల్లి, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:**


12 టైర్ల వాహనాలలో 25 టన్నులు లోడింగ్ చేసి పంపించాల్సి ఉన్నప్పటికీ నిబంధనలను భేఖాతర్ చేస్తూ ఏకంగా 28 టన్నుల నుంచి 30 టన్నుల లోడింగ్ చేసి పంపిస్తున్న సంబంధిత అధికారులకు తెలియకపోవటం విశేషం. 14 టైర్ల వాహనాలలో 30టన్నులకు గానూ 35 టన్నుల నుంచి 40 టన్నుల పైగా లోడ్ చేసి తరలిస్తున్న ఎలాంటి చర్యలు తీసుకుపోవటం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి. ఎదో మొక్కుబడిగా ఎవరో ఒక రైతు పేరు పెట్టి ఆ పేపర్ ను తీసుకొని రైతు ధాన్యాన్ని తరలిస్తున్నారని అమాయక రైతుల పేరుతో దొంగ బిల్లులను సృష్టిస్తు సరుకును తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రూ. 8 నుంచి రూ. 10 లక్షల వరకు ఉన్న ధాన్యాన్ని కేవలం రూ. 5.50 లక్షల నుంచి రూ. 6 లక్షలుగా బిల్లులను సృష్టించి మరి పంపుతున్నట్లు తెలుస్తుంది. అంతే కాకుండా ముందస్తుగా ఉన్న ఒప్పందం ప్రకారం సంబంధిత లారిలలో సరుకుతో బయలుదేరే ముందు అధికారులు, బాధ్యులకు ముందస్తుగా సమాచారం ఇవ్వడంతో ఆ విషయాన్నీ చెక్ పోస్ట్ సిబ్బందికి తెలుపడంతో అక్కడ ఎవరు లేకుండా వెళ్లిపోతున్నారనేది సమాచారం. వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు, దళారులతో కుమ్మక్కు కావడం వల్ల అతి తక్కువ రేటుకు కొని రాష్ట్రం దాటించి ఒక్కొక వ కింటాకు సుమారుగా రూ. వెయ్యి నుంచి రూ. 2వేల వరకు అధిక రేటుకు అమ్ముకుంటూ అధిక లాభాలను అర్జీస్తున్నట్లు తెలుస్తుంది. ఇలా అధికారులు, దళారులతో కుమ్మక్కు అవడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి పడుతుందనేది వాస్తవం. ఆరుగాలం కష్టపడి పండించిన రైతు పంటకు నష్టం జరగదనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ప్రభుత్వ ఆశయాలకు సంబంధిత శాఖ అధికారులు, దళారుల వల్ల ఆ లక్ష్యం నీరుగారే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా అధికారులు చొరవ చూపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న దళారులు, వారికి అంతర్గతంగా సహకరిస్తున్న సంబంధిత శాఖ అధికారులపై విచారణ నిర్వహించి శాఖపరమైన చర్యలు తీసుకొని పక్షంలో రైతులతోపాటు ప్రభుత్వ ఆదాయానికి మరింత గండిపడే ప్రమాదం లేకపోలేదు. అంతే కాకుండా రూ. వేలలో జీతాలు తీసుకుంటున్న బొమ్మనపల్లి చెక్ పోస్ట్ సిబ్బంది సైతం అసలు విధుల్లో ఉండడం లేదనేది కళ్ళకు కనిపిస్తుంది. అసలు చెక్ పోస్టుల వద్ద 24 గంటలకు ఒకరు చొప్పున విధుల్లో ఉండాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుతం ఉన్న సిబ్బంది మాకు విధులతో పనేంటి మొక్కుబడిగా విధుల్లో ఉన్నట్టు అధికారులు మాకు ఎలాగూ సహకరిస్తారులే..

ఎందుకంటే అధికారులు, దళారులు చెప్పినట్టు మేము వ్యవహారీతున్నాము కదా అనే ధోరణితో నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నట్లు తెలుస్తుంది. ఆదివారం మధ్యాహ్నం సుమారుగా 1:36 గంటల సమయంలో బొమ్మనపల్లి చెక్ పోస్ట్ వద్ద ఏ ఒక్క సిబ్బంది విధుల్లో లేకపోవమే నిదర్శనం. ప్రభుత్వ అధికారులు రైతుల పక్షాన ఉండాల్సింది పోయి దళారులకు అనుకూలంగా వ్యవహరించడం ప్రశ్నలు సైతం రైతుల నుండి ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇల్లందు మార్కెట్ యర్డు పరిధిలో గల చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేస్తే దళారులకు సంబంధించిన శాఖ అధికారులకు మధ్య ఉన్న రూపాయి కారు ఒప్పందం బహిర్గతమయ్యే అవకాశం ఉందని పలువురు రైతులు కోరుతున్నారు.

# అకాల వర్షంతో అతలాకుతలం

(మొదటి పేజీ తరువాయి)

ఆరబోసిన పంటను అకాల వర్షం నీట ముంచడంతో దాన్యమంతా తడిసి ముద్దయింది. పలువురి మామిడి తోటలు సైతం అకాల వర్షానికి కాసిన ఖాతా నేలరాలిపోయింది. వర్షంతో కూడిన గాలి బీభత్సానికి విద్యుత్ స్తంభాలు, నివాస గృహాలు, భారీ వృక్షాలు నేలకొరిగాయి. జిల్లాలోని పలు మండలాల్లో వర్షం బీభత్సం సృష్టించడంతో మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. పినపాక మండల పరిధిలోని ఇప్పల గుంపు గ్రామం లో సిమెంట్ రేకుల ఇంటిపై తాటి చెట్టు పడడంతో వ్యక్తికి గాయాలయ్యాయి.











## మానవత్వం చాటుకున్న హిజ్రాలు

**చర్ల/దుమ్ముగూడెం, 21 ఏప్రిల్, ప్రజాజ్యోతి:**

ఈ మధ్యకాలంలో ఎక్కడ శుభకార్యం జరిగినా హిజ్రాలు అక్కడికి వెళ్లి ఆడి, పాడి కొంత సొమ్ము నజరానాగా తీసుకుంటున్నారు. ఇందుకు భిన్నంగా నజరానా తీసుకోవడానికి వెళ్లిన హిజ్రాలే పెళ్లికూతురుని ఆశీర్వదించి తమకు తోచినంత నగదును ఇచ్చి తమ ఇంటి ఆడ బిడ్డగా ఆశీర్వదించి చీర సారె పెట్టిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం చిన్న బండిరేవు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. చిన్న బండిరేవు గ్రామానికి చెందిన దండేల బాబురావు ఏడు నెలల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. అతడి కుమార్తె లక్ష్మీదేవి వివాహం ఆదివారం జరుగుతున్న నేపథ్యంలో అక్కడకు వెళ్లిన చర్ల కు చెందిన హిజ్రాలు అమూల్య, రుచిత, ప్రవీణ, శృతి, పావని లు ఆ ఇంటి పరిస్థితిని గమనించి వారికి సహాయం చేద్దామనే నిర్ణయానికి వచ్చారు. అనుకున్నదే తడవుగా తమ వద్ద ఉన్న నగదును, చీర, పసుపు, కుంకుమ, గాజులు పెళ్ళికూతురికి అందజేసి మానవత్వం చాటుకున్నారు. చప్పట్లు కొట్టి డబ్బులు తీసుకోవడమే కాదు తమకు ఇవ్వడమూ తెలుసు అని నిరూపించారు. రొటీన్ కు భిన్నంగా జరిగిన ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ అవడంతో ప్రజలు హిజ్రాల మంచితనం గురించి చర్చించుకుంటున్నారు.

## నిల్వ ఉంచిన కలప స్వాధీనం

**ఇల్లందు, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:**

పట్టణ శివారు ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన కలపను ఆదివారం అటవి శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సత్యనారాయణ పురం శివారులోనీ ఓ పొలంలో కలప నిల్వ ఉన్నట్లు సమాచారం మేరకు దాడులు చేసినట్లు తెలిపారు. 62 కలప దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన కలప విలువ సుమారుగా రూ. 1.20 లక్షలు ఉంటుందని తెలిపారు. కలపను డిపోకు తరలించి విచారణ నిర్వహిస్తున్నామన్నారు.

## బీఎస్పీ ఎన్నికల స్టార్ కాంపైనర్‌గా యెర్రా కామేష్

**కొత్తగూడెం, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:**



వచ్చే నెల 13న తెలంగాణ లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బహ జన్ సమాజ్ పార్టీ ఎన్నికల స్టార్ కాంపైనర్ గా కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రాకామేష్ ను బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ప్రకటిం చారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహి ంచేందుకు తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి నుండి అధికారికంగా అనుమతులు పొందారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల పర్యటించి బీఎస్పీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుక్న ముందుకు సాగుతానని చెప్పారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు తొంబై శాతానికి పైగా ఉన్న బహుజ నుల కు,అగ్రవర్ణాలకు మధ్య పోటీగా అభివర్ణించారు. ప్రజల గుండెల్లో బహుజన వాదం బలంగా ఉందని దాన్ని ఓట్ల రూపంలో మరల్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# బంక్‌లో డీజిల్, పెట్రోల్‌లకు బదులు నీళ్లు

**- షాక్‌లో వినియోగదారులు**
**- నిర్వాహకులను ప్రశ్నించిన వైనం**



**ఇల్లందు, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:** సాధారణంగా బంక్ లో పెట్రోల్, డీజిల్ రావడం సహజం. కానీ ఓ బంక్ లో కొంతమంది వినియోగదారులు తన వాహనాలకు డీజిల్, డీజిల్ అవసరం ఉండి పట్టణంలోని ఒక బంక్ కు రావడం జరిగింది. కానీ అక్కడి సిబ్బంది డీజిల్, పెట్రోల్ ను బాటిల్ లలో కొట్టగా అందులో నీరు రావడంతో వినియోగదారులు షాక్ కు గురి అయ్యారు. అసలు బంక్ లో డీజిల్, పెట్రోల్ కు బదులుగా నీటిని అమ్ముతారా అని నిర్వాహకులను ప్రశ్నించారు. తాము గమనించకుండా ఉంటే ఏమిటని, ఆ నీటిని అలాగే వాహనంలో పోస్తే వాహనానికి ఏమైనా అయితే ఎవరు బాధ్యులని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా ఇలా జరిగినా కాని సంబంధిత అధికారులు విచారణ నిర్వహించి నిర్వాహకులపై ఏమైనా చర్యలు తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. కాగా ఆ బంక్ లో సుమారుగా 20 మంది వినియోగదారులు పెట్రోల్, డీజిల్ కోసం వచ్చినట్లు తెలుస్తుంది. నిర్వాహకులు మాత్రం తమ బంక్ మరమ్మత్తులు జరుగుతున్నందున వాటర్ ట్యాంక్ లకు వెళ్లి ఉండవచ్చని వినియోగదారులను సముదాయించినట్లు సమాచారం.



# వృద్ధులు, అనాధలకు అన్నదాన, వస్త్రదానం





**అశ్వారావుపేట, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:** పట్టణంలోని అమ్మ సేవాసదనంలో దమ్మపేట మండలంలోని మందలపల్లి రామాలయం వద్ద అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు తన కుమార్తె డాక్టర్ తాటి మహాలక్ష్మి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు, అనాధలకు అన్నదాన, వస్త్రధాన నిర్వహించారు. అనంతరం అమ్మ సేవాసదనం నిర్వహకురాలు అనసూయకు రూ. 10వేలు నగదు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన భార్య రత్నకుమారి, కుమార్తె మహాలక్ష్మి పేరుపై భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. అనాధలకు, వృద్ధులకు సేవ చేయటం భగవంతుడిచ్చిన వరంగా తలుస్తున్నామని, సేవ చేయాలన్న తలంపును తన కుమారుడు తాటి రవికుమార్ మరింత ముందుకు తీసుకెళ్లాడని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంకత మల్లికార్జునరావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు పోట్లా రాజులు, మైలవరపు మల్లి శ్రీరామమూర్తి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ, ఆరేపల్లి గోవింద్ ,మోటూరు మోహన్, బైటి రాజేష్, వాడే నాగరాజు ,సోయం చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ షెడ్యూల్ రక్షణ కోసం ఆదివాసీలను గెలిపిద్దాం

**గుండాల, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:** మహబూబాద్ పార్లమెంట్ స్థానాన్ని ఆదివాసులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం గుండాల మండలం గు నరసాపురం, వేపలగడ్డ గ్రామాల్లో ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీలు లంబాడీలకు టికెట్ ఇచ్చి గిరిజనులను మోసం చేశాయని, ఈ ప్రాంతంలో ఆదివాసులే అత్యధికంగా ఉన్న ఆదివాసులకు టికెట్ ఇవ్వకపోవడం సరైనది కాదన్నారు. ఆదివాసులు ఒకే జెండా ఎజెండాతో ఉండి ఆదివాసులకే ఓటు వేసి ఆదివాసులనే గెలిపించాలని అన్నారు. ఐదో షెడ్యూల్ ను రక్షించుకోవాలన్నారు. ఆదివాసుల హక్కులు చట్టాలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఇందుకోసం అందరూ సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మైపతి అరుణ్ కుమార్ అన్నారు. మహబూబాద్ పార్లమెంట్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఏ ఒక్క ఆదివాసికి టికెట్ ఇవ్వలేదని ఆదివాసి గెలవలేదని ఈసారి సింహం గుర్తుపై ఓటు వేసి ఆదివాసిని గెలిపించి ఆదివాసులు సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో తులం దెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు.



# పంట నష్టం రైతులకు భరోసా

**గుండాల, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:** మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని కాలి బూడిదైన మొక్కజొన్న పంట నష్టం రైతులకు ఆర్యవైశ్య గ్రీన్‌ఫీల్డ్ అధ్యక్షులు మానాల వెంకన్న భరోసా కల్పిస్తూ ధైర్యం చెప్పారు. పోతిరెడ్డిగూడెం గ్రామంలో 10 మంది రైతుల 25 ఎకరాల మొక్కజొన్న చేను ప్రమాదవశాత్తు కాలిపోగా వెంకన్న ప్రత్యక్షంగా వెళ్లి కాలిపోయిన మొక్కజొన్నను పరిశీలించి రైతులకు ధైర్యం కల్పిస్తూ వచ్చే సీజన్లో 80 కట్టాల యూరియా విత్తనాలను అందిస్తామని చెప్పారు. ఇదే గాక అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పంట ప్రయోగంతో దిగుబడి అంచనా





**దుమ్ముగూడెం, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:** వరి పంటకోత ప్రయోగం ద్వారా దిగుబడి అంచనా వేస్తామని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు అన్నారు డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ హైదరాబాద్ నుండి వచ్చిన అధికారుల ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలోని రావులపల్లి పృథ్వి సాగు చేస్తున్న పొలం లో ఐదు మీటర్ల పొడవు ఐదు మీటర్ల వెడల్పుతో పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఇందులో మొదటి ప్రయోగంలో 7.285 కిలోల రెండో ప్రయోగం 14.735 కిలోలు దిగుబడి వచ్చిందని సిపిఓ యు. శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం ఆయన సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఆటోమేటిక్ మెథడ్ స్టేషన్ యొక్క పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నుండి పరిశీలనకు వచ్చిన అధికారులు ఎం రాంబద్రం, కన్సల్టెంట్, టీఎస్డిపిఎస్, వెంకట్రావు ఉపగనంక అధికారి తిరుపతిరావు, ఉపగనాంక అధికారి సబ్ కలెక్టర్ ఆఫీస్ బి ప్రదీప్, ఎం పిఎస్ఓడి గ్రూప్ సింగ్ రైతులు పాల్గొన్నారు.

# పెరిగిన తునికి ఆకు రేటు



**గుండాల, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:** ఏజెన్సీ ప్రాంతంలో రెండో పంటగా పేరుందిన తునికాకు రేటు పెరిగిందని ఆదివారం మండలంలోని వెన్నెల బైలు గ్రామంలో తునికాకు కాంట్రాక్టర్లకు అఖిలపక్ష నాయకులకు మధ్య జరిగిన చర్చల్లో రేటును గతము కంటే అదనంగా రెండు పైసలు పెంచి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇరువురు మధ్య జరిగిన చర్చల్లో గతంలో మూడు రూపాయల ఒక పైసా ఉండగా ఈసారి రెండు పైసలు అదనంగా పెరగడంతో మూడు రూపాయల మూడు పైసలుగా అమ్మ నిర్ణయించడం తో పాటు వివిధ పనులకు గాను గతం కంటే అదనంగా పెంచి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ చర్చల్లో కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు



**టేకులపల్లి, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:** మండలంలోని మొక్కంపాడు తండా గ్రామంలో బొడ్రాయి శీతల పరమేశ్వరి ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట వారం రోజుల క్రితం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆదివారం 9వ రోజు ఉత్సవాలలో భాగంగా అమ్మవార్లకు జరిగే కార్యక్రమంలో మహిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మేళా తాళ్లలతో, డప్పు వాయిద్యాలతో బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 138వ మేడే జరపాలి




ఇల్లందు, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి: దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 138వ మేడే వేడుకలు జరపాలని ఐఎఫ్టియూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో జరిగిన ఇల్లందు భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) భద్రాద్రి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాల్లో, 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ మార్చివేసి మిగతా 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేశారని విమర్శించారు. ఈనాలుగు లేబర్ కోడ్స్ కార్మిక సమ్మెపై అనేక ఆంక్షలు, 8 గంటలకన్నా అధిక గంటలు పని చేయించుకోవచ్చనే నిబంధన, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వంటి కార్మిక వ్యతిరేక విధానాలను ఈ నాలుగు లేబర్ కోడ్స్లో పొందుపరిచారన్నారు. 8 గంటల పని స్థానంలో 12 గంటలు పని చేయొచ్చనే నిబంధన తీసుకొచ్చిన తర్వాత అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని దోచుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. 8 గంటల పని దినం నిబంధన ఉన్ననాడు కూడా యాజమాన్యం అధిక గంటలు పని చేయించిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. సెలవులకు కూడా నోచుకోని దయనీయ స్థితి కార్మిక వర్గానికి ఏర్పడబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క రైతు వ్యతిరేఖ నల్ల చట్టాలను తీసుకొచ్చి భూమి నుండి రైతులను వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. భవిష్యత్తులో రైతును మ్యూజియంలో చూసే పరిస్థితి రాబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మేడే కార్మిక వర్గానికి చరిత్ర కలిగిన నెల ఆనెలలోనే పార్లమెంట్ ఎన్నికలు వస్తా ఉన్నాయన్నారు. కార్మిక వర్గం హక్కులు పనిగంటలు చట్ట సవరణలు దృష్టిలో పెట్టుకొని మేలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి గోపాలరావు, మల్లెల వెంకటేశ్వర్లు, పాయం వెంకన్న, సుందర్, శ్రీరాముల శేషయ్య, ఆర్ మధుసూదన్ రెడ్డి, వేముల గురునాథం, మల్సూరు, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కార్డు రెన్యూవల్ చేసుకోవాలి: జీఎం



ఇల్లందు, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి: సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ మెడికల్ కార్డు కలిగి ఉన్న మాజీ ఉద్యోగులు మెడికల్ కార్డు ఉన్న మజీ ఉద్యోగుల భార్యలు మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో లైవ్ సర్టిఫికేట్ సమర్పించడం జరుగుతుందని, తప్పకుండా ఈ మెడికల్ కార్డు రెన్యూవల్ చేసుకోవాలని ఏరియాలల్ జియం జాన్ ఆనంద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. దాదాపు 282 మంది మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు గత నవంబర్ నెల నుండి ఇప్పటివరకు వారి మెడికల్ కార్డు రెన్యూవల్ కొరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించలేదన్నారు. దీని వల్ల వారి మెడికల్ కార్డు సేవలు నిలిపివేయబడ్డాయని పేర్కొన్నారు. మెడికల్ కార్డు రెన్యూవల్ కొరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించని మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు ఆన్లైన్ ద్వారా లైవ్ సర్టిఫికెట్ సమర్పించి వారి మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకుని అత్యవసర వైద్య సేవలు పొందాలని కోరారు.

## బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుని గెలిపించండి



పాల్వంచ, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి: పాల్వంచ మండలం లోని లక్ష్మీదేవి పల్లి, బసవతారక కాలనీ, సోముల గూడెం, కేశవపురం, 21, 22, 23, 24 పోలింగ్ బూత్ ల్లో ఆదివారం ఉదయం మండల నాయకుడు నాలుగు పోలింగ్ బూత్ ల ఇంచార్జ్ ధారావత్ నరేష్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటి కి కరపత్రాల తో విస్తృత ప్రచారం చేశారు. కార్యక్రమం లో బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతు మూడోవ సారి మోడీ ప్రధాని కావాలంటే మన ఖమ్మం పార్లమెంట్ లో వినోద్ రావు గెలవాలి అని అన్నారు. దేశం లోని గ్రామాలు నరేంద్ర మోడీ హయం లోనే పెద్ద ఎత్తున అభివృద్ధి చెందాయని అన్నారు. పాల్వంచ వాసి ఉన్నత విద్యావంతుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త సంఘ సేవకుడు అయిన తాండ్ర వినోద్ రావు ని ఈ ఎన్నికల్లో గెలిపించుకొని ఒక్క సారి బీజేపీ కి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ రాష్ట్రము లో కాంగ్రెస్ టీడీపీ బీ ఆర్ ఎస్ పార్టీ లను చూసిన ప్రజలు ఈ సారి బీజేపీ పార్టీ కి పట్టం కట్టాడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ ప్రాంతం కి మోడీ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సహాయం చేసినారని అన్నారు. నిజాయితీ పాలన ప్రజా పాలన రావాలంటే బీజేపీ మరొక మారు గెలవాలి మోడీ ప్రధాన మంత్రి కావాలి అని దేశ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలు కూడ చూస్తున్నారని అన్నారు మోడీ హాయం లోనే మునుపెన్నడు లేని విధంగా దేశం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. విశ్వ గురువుగా పేరు పొందిన మన మోడీ మరొక సారి ప్రధాని అయితే మన దేశాన్ని ప్రపంచం లోనే అగ్రగామిగా నిలుపుతారని అన్నారు. మోడీ మరొకసారి ప్రధాని కావాలంటే మన ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి అయిన తాండ్ర వినోద్ ని కచ్చితంగా గెలిపించాలని కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపు మురళి, శ్రీను, కిట్టు, ప్రదీప్, రమ, త్రివేణి, అనురాధ, ఆంజనేయులు, శ్రీనివాస్ రావు, శివ సుధీర్ మరి కొందరు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ మహాసభలో ఇల్లందు నేతలు



ఇల్లందు, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి: సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియూసి) మహాసభ ఆదివారం గోదావరిఖనిలోని బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ మహాసభలకు ఇల్లందు ఏరియా నుండి సెంట్రల్ కమిటీ నాయకులు కొండూరి చిన్న, మహబూబ్, సీనియర్ నాయకులు యండి. ఖాజా గౌస్ మోహినుద్దిన్, రవి నాయక్, ఫరీద్, తోట వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా



ఐఎన్టియూసి జాతీయ అధ్యక్షుడు సంజీవరావును సీనియర్ నాయకుడు యండి ఖాజా గౌస్ మోహినుద్దీన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని యాజమాన్యంతో చర్చించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

## కిరాణా దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

టేకులపల్లి, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి: మండలంలోని రోళ్లపాడు గ్రామానికి చెందిన పాయం నరసింహ నూతన కిరాణా దుకాణాన్ని ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఇది గణేష్, బానోత్ భద్రు, రాము, అజ్మీర వీరన్న, బేతంపూడి మాజీ సర్పంచ్ యదలపల్లి బాబు, రామారావు, రేఖ శివాజీ, చీమల పొట్టయ్య, నంగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సింగరేణి స్థలాలకు రక్షణ..!

*–ఫెన్సింగ్ వేస్తున్న వైనం*

*–కబ్జాలకు గురవుతున్నందున చర్యలు షురూ...?*



ఇల్లందు, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి: ప్రస్తుత సమాజంలో ఎలాంటి స్థలాలనైనా కబ్జాలకు గురవుతున్న ఘటనలు



ప్రతిరోజు ఏదో ఒక దగ్గర వింటూనే ఉన్నాం. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా అధికారులు ముందస్తు చర్యల్లో నిమగ్నమయ్యారు. అందులో భాగంగా జేకే కాలనీలోని సింగరేణి స్థలాలకు ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పిస్తున్నారు. అంతేకాకుండా ఇతర ప్రాంతాల్లో సైతం సింగరేణి స్థలాలను గుర్తించి వాటికి సైతం రక్షణ కల్పించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఇలా చేయడం వల్ల కబ్జా చేయాలని ప్రయత్నాలు చేసే వారికి అవకాశం ఉండదనే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు సమాచారం. ఇల్లందు ఏరియా అధికారుల ముందస్తు ప్రణాళికలను ఇల్లందు కార్మికులతో పాటు పట్టణ ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.